# శాస్త్రవేత్తలు-జీవిత చరిత్ర-వారి సేవలు

## ఆర్యభట్ట

- ఇతడు భారతీయుడు
- రాసిన గ్రంథాలు : ఆర్యభట్టీయం, ఆర్యభట్ట సిద్ధాంతం.

**ఆర్యభట్ట సిద్ధాంతం:** రోజువారీ ఖగోళ లెక్కలను గణించి, పూజా పునస్కారాలకు మంచి రోజులు నిర్ణయించడానికి ఒక గైడ్ లాంటిది. నేటి పంచాంగకర్తలకు ఇది ప్రముఖమైన గ్రంథం.

**ఆర్యభట్టీయం :** దీనిలో గణిత, ఖగోళ శాస్త్రాలకు సంబంధించిన అనేక లెక్కలున్నాయి. ఇది 4 భాగాలుగా విభజింపబడి 121 శ్లోకాలను కలిగి ఉంది. ఈ నాలుగు భాగాలు గీతికా పాదం, గణిత పాదం, గోళ పాదం, కాల పాదం.

- దీనిలో భూమి గుండ్రంగా ఉందని, అది అక్షం చుట్టూ గుండ్రంగా తిరుగుతుందని దీని వల్ల పగలు, రాత్రి ఏర్పడుతున్నాయని వివరించాడు.



- భూభ్రమణం వల్ల పగలు రాత్రి ఏర్పడుతున్నాయని, భూమిపై ఒక భాగంలో పగలు ఉంటే, మరో భాగంలో రాత్రి ఉంటుందని వివరించాడు.
- చంద్రుడిపై చీకటిగా ఉంటుందని, సూర్య కాంతి పడటం వల్లనే చంద్రుడు ప్రకాశిస్తున్నట్లు వివరించాడు.
- సూర్య, చంద్ర గ్రహణాలు, భూమి, చంద్రుని నీడ వల్ల ఏర్పడతాయని భూకేంద్రక సిద్ధాంతానికి ఊతం ఇచ్చాడు.
- ఈ గ్రంథంలో వర్గ మూలాలను, ఘన మూలాలను కనుక్కునే పట్టికలను, త్రికోణమితీయ పట్టికలను, గ్రహమండల నమూనాకు దీర్ఘవృత్తాకార కక్ష్యలను సూచించాడు.
- గామా విలువను 3.1416గా కచ్చితంగా కనుగొన్నాడు.
- ఈ గ్రంథంలో దశాంశ పద్ధతి, దీర్ఘచతురస్ర, త్రిభుజ, వృత్త వైశాల్యాలను కనుగొనే పద్ధతులను వివరించాడు.
- బీజ గణితం గురించి వివరించిన ఖ్యాతి, దాన్ని మొదటగా ఉపయోగించిన ఖ్యాతి ఆర్యభట్టదే.
- సమీకరణాలను పల్వరైజర్ పద్ధతి ద్వారా సాధించే విధానం, అంక, గుణశ్రేఢులను, సైన్ పట్టికలను తెలియజేశాడు.

## సి.వి.రామన్

- ఈయన భారతీయుడు.
- కేవలం రూ.200 విలువ చేసే పరికరాలను ఉపయోగించి 1930లో 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నాడు. ఇందుకు ఆయనకు నోబెల్ బహుమతి లభించింది.
- పారదర్శకంగా ఉన్న ఘన/ద్రవ/వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినపుడు అది దాని స్వభావాన్ని మార్చుకుంటుందనే దృగ్విషయాన్ని తెలిపేదే రామన్ ఎఫెక్ట్.
- రామన్ ఎఫెక్ట్‌కు కారణం క్రాంప్టన్. క్రాంప్టన్‌కు 1927లో నోబెల్ బహుమతి వచ్చింది. క్రాంప్టన్ ఎఫెక్ట్ X కిరణాల విషయంలో నిజమైనపుడు అది కాంతి విషయంలో మాత్రం ఎందుకు నిజం కాదు అన్న ప్రశ్న రామన్ ఎఫెక్ట్ కనుగొనడానికి కారణం అయ్యింది.
- సి.వి.రామన్ – వయోలిన్, సితార్ ఎలా సంగీతాన్ని పలికిస్తాయో అధ్యయనం చేశాడు.
- రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ వల్ల సుమారు 2,000



రసాయన పదార్థాల అంతర్గత నిర్మాణం, ఆ తర్వాత స్ఫటికాల నిర్మాణం తెలుసుకోవడం జరిగింది. స్పెక్ట్రోగ్రఫీ గొప్ప శాస్త్రంగా అధ్యయనం చేస్తున్నారు.

- ఇంకా ఫార్మాస్యూటికల్స్ బయాలజీ, పొల్యూషన్ స్టడీస్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ విభాగాలు అంచనాలకు అందకుండా బహుముఖంగా విస్తరిస్తున్నాయి.
- ఆయనకు1954లో దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' లభించింది.



## సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్

- ఈయన భారత సంతతి అమెరికన్
- సి.వి.రామన్ మేనల్లుడు
- 1983లో నోబెల్ బహుమతి గ్రహీత. (కృష్ణబిలాలపై పరిశోధనకు)
- చంద్రశేఖర్ ప్రతిపాదించిన ఖగోళ భౌతికశాస్త్రం ప్రసిద్ధి చెందిన అంశం – చంద్రశేఖర్ లిమిట్
- ఎక్కువ ద్రవ్యరాశి కలిగిన నక్షత్రం తన ద్రవ్యరాశిని, చంద్రశేఖర్ లిమిట్‌ను మించినట్లయితే అది విస్ఫోటనం చెంది సూపర్ నోవాగా ఏర్పడగా, ఆ ద్రవ్యరాశిని అంతరిక్షంలోకి వెదజల్లుతుంది. ఇలాంటి సందర్భాల్లో విడుదలైన శక్తి లక్షలాది అణుబాంబుల శక్తికి సమానంగా ఉంటుందని వివరించాడు.
- ఏ నక్షత్రమైనా కృష్ణబిలంగా మారాలంటే ఒక నిర్దిష్ట ద్రవ్యరాశి కంటే ఎక్కువ ఉండాలి. సుబ్రహ్మణ్య చంద్రశేఖర్ ఈ నిర్దిష్ట ద్రవ్యరాశి పరిమితిని కనుక్కున్నాడు. దీన్నే చంద్రశేఖర్ లిమిట్ అంటారు. ఈ పరిమితి మన సూర్యుడి ద్రవ్యరాశి కంటే 1.5 (ఒకటిన్నర) రెట్లు అధిక ద్రవ్యరాశి.

## ఎ.పి.జే అబ్దుల్ కలాం

పోటీ పరీక్షల ప్రత్యేకం
జీఎస్

- అబ్దుల్ కలాం భారతీయుడు.
- భారత రాష్ట్రపతి అయ్యేనాటికి తన జీవితంలో నాలుగు దశలు దాటి వచ్చారు.

**మొదటి దశ (1963–82)**

- ISRO లో వివిధ హోదాల్లో పనిచేశారు.
- తుంబా ఉపగ్రహ ప్రయోగ వాహక బృందంలో చేరాడు. అక్కడే S.L.V–3 మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ అయ్యాడు.
- కలాం నేతృత్వంలోని స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (S.L.V–3) ద్వారా రోహిణి అనే శాస్త్ర పరిజ్ఞాన సంబంధ ఉపగ్రహాన్ని 1980లో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.
- మన రాకెట్ వ్యవస్థ బలం పుంజుకుంది కలాం హయాంలోనే.

**రెండో దశ (1982–92)**

- 1992లో DRDO (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)లో చేరారు.
- DRDO డైరెక్టర్‌గా ఆయన ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు సారథ్యం వహించాడు.

**కలాం ఆధ్వర్యంలో తయారైన మిసైల్స్**

- నాగ్ (యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్)
- పృథ్వీ (బాటిల్ ఫీల్డ్ మిసైల్)
- ఆకాశ్ (ఎయిర్ మిసైల్)
- త్రిశూల్ (క్విక్ రియాక్షన్ ఎయిర్ మిసైల్)
- అగ్ని (మధ్యశ్రేణి మిసైల్)



- ఆయనను 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పిలుస్తారు.

**మూడో దశ (1992–2001)**

- 1992లో భారతదేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారు అయ్యాడు.
- ఈయన కృషి ఫలితంగానే 1998లో పోఖ్రాన్ –II అణు పరీక్షలు విజయవంతంగా జరిగాయి.
- ఫలితంగా భారతదేశం అణ్వస్త్ర దేశాల సరసన నిలిచింది.

**నాలుగో దశ:** 2001 ప్రారంభం

- 2001లో అన్నా యూనివర్సిటీలో టెక్నాలజీ అండ్ సొసైటీ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రొఫెసర్‌గా చేరారు.
- టెక్నాలజీ లక్ష్యాల సాధనలో తన కలలను సాకారం చేసుకునేందుకు యువకుల మేధస్సుకు చురుకు పుట్టించాలనుకున్నారు. 2003 ఆగస్టులోగా లక్ష మంది విద్యార్థులను కలిసి ఆయన ప్రసంగాలతో స్ఫూర్తినిచ్చారు. అప్పటికే 40 వేల మందిని కలిశాక 2002, జూలై 25న రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.
- ఈయనకు 1981లో పద్మభూషణ్, 1990లో పద్మవిభూషణ్, 1997లో భారతరత్న పురస్కారాలు లభించాయి.
- 30 విశ్వవిద్యాలయాల నుంచి డాక్టరేట్స్ అందుకున్న గొప్ప వ్యక్తి.

### రాసిన పుస్తకాలు

- ఇండియా 2020
- ఇగ్నైటెడ్ మైండ్స్
- ఇండియా మై డ్రీమ్
- ఎన్విజియోనింగ్ యాన్ ఎంపవర్డ్ నేషన్
- స్వీయజీవిత చరిత్ర – 'వింగ్స్ ఆఫ్ ఫైర్'

**ఇతరులు రాసిన జీవిత చరిత్రలు**

- ఎటర్నల్ క్వెస్ట్– లైట్ అండ్ టైమ్స్ ఆఫ్ డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం
- ప్రెసిడెంట్ ఎ.పి.జె కలాం
- ఎ.పి.జె అబ్దుల్ కలాం –ద విజనరీ ఆఫ్ ఇండియా
- సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ –ఎ.పి.జె. అబ్దుల్ కలాం
- ఎ లిటిల్ డ్రీమ్ (డాక్యుమెంటరీ ఫిల్మ్)



కిషన్ పెర్షాద్

## ఉద్యోగుల సివిల్ లిస్ట్(1894) నివేదిక

- హైదరాబాద్ రాజ్యంలో మొత్తం గెజిటెడ్ ఆఫీసర్స్ 680. అందులో ముల్కీలు 233, నాన్‌ముల్కీలు 447.
- 1916లో ముల్కీ ఉద్యమాన్ని అధికారికంగా తొలిసారిగా ప్రారంభించినవారు– కిషన్ పెర్షాద్ (హైదరాబాద్ లాయర్).
- ఈ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నవారు సర్ నిజామత్ జంగ్, అక్బర్ అలీఖాన్.
- 1901లో కారన్ వాకర్ అనే ఆంగ్లేయుడు (నాన్ లోకల్) నిజాం దర్బార్‌లో ఫైనాన్షియల్ సెక్రటరీగా చేరి తర్వాత కాలంలో ఆర్థిక మంత్రి అయ్యాడు.
- అప్పటి నిజాం రాజ్యంలోని ఆంగ్ల ప్రభుత్వ ప్రతినిధి 'కిషన్ పెర్షాద్(కిషన్ ప్రసాద్)' ముల్కీలకు అండగా నిలిచాడు.

**నోట్:** మీర్ ఉస్మాన్ అలీఖాన్ మొదటి ప్రధాని – కిషన్ పెర్షాద్(ముల్కీ)

- తర్వాత కాలంలో కిషన్ పెర్షాద్, కారన్‌వాకర్(నాన్ లోకల్)కు మధ్య వాగ్వివాదం జరిగింది.
- ఫలితంగా ఈ ముల్కీ సమస్య విషయంలో ప్రభుత్వం స్పందించింది.
- మీర్ మహబూబ్ అలీఖాన్ (1869–1911) 1910లో ముల్కీ నిబంధన అనే ఫర్మానాను జారీ చేశాడు.
- ఉస్మాన్ అలీఖాన్ (7వ నిజాం) కాలంలో ముల్కీ నిరసనలు ఉద్యమ రూపంగా మారి తీవ్ర సంఘర్షణకు దారితీశాయి.
- ముల్కీల చైతన్యానికి కృషి చేసిన వ్యక్తి– అఘోరనాథ్ ఛటోపాధ్యాయ.

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఆర్ఎస్‌సీలో...

**హైదరాబాద్ బాలానగర్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 71
- **పోస్టులు:** రీసెర్చ్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్–1, ప్రాజెక్ట్ సైంటిస్ట్, జేఆర్ఎఫ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 8
- **వెబ్‌సైట్:** https://www.nrsc.gov.in

### బీబీనగర్ ఎయిమ్స్‌లో...

**బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** మెడికల్ ఫిజిసిస్ట్, క్లినికల్ సైకాలజిస్ట్, చైల్డ్ సైకాలజిస్ట్
- **విభాగాలు:** రేడియో థెరపీ, న్యూక్లియర్ మెడిసిన్, సైకియాట్రీ, పీడియాట్రిక్స్
- దరఖాస్తు, చివరితేదీ తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://aiimsbibinagar.edu.in

### ఎన్‌హెచ్‌పీసీలో..

**నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌పీసీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 280
- **పోస్టులు:** ట్రెయినీ ఇంజినీర్, ట్రెయినీ ఆఫీసర్ తదితరాలు
- **విభాగాలు:** సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఐటీ, జియాలజీ, ఎన్విరాన్‌మెంటల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 26
- **వెబ్‌సైట్:** https://www.nhpcindia.com/

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. కరెంట్ అఫైర్స్, కెమిస్ట్రీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

### డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. అగ్ని క్షిపణి.. ఇది మధ్యస్థ దూరాల నుంచి ఖండాంతరాలను ఛేదించగలదు. దీన్ని హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. అగ్ని క్షిపణికి సంబంధించి సరిగా జతపర్చండి?

| క్షిపణి | రేంజ్ |
|---|---|
| ఎ. అగ్ని –1 | I. 2000–3000 కి.మీ |
| బి. అగ్ని –2 | II. 700–1250 కి.మీ |
| సి. అగ్ని–3 | III. 3,500–5000 కి.మీ |
| డి. అగ్ని– 4 | IV. 3000–4000 కి.మీ |
| ఇ. అగ్ని–5 | V. 5000–8000 కి.మీ |

**జవాబు:** ఎ–II, బి–I, సి–III, డి–IV, ఇ– V

2. ఎంఐఆర్‌వీ టెక్నాలజీ అంటే ?
   1) మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్ టెక్నాలజీ
   2) మల్టిపుల్ ఇన్‌స్టిట్యూషనల్ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్ టెక్నాలజీ
   3) మల్టిడైమెన్షనల్ ఇండిపెండెంట్లీ రీఎంట్రీ వెహికల్ టెక్నాలజీ
   4) పైవేవీ కాదు

   **జవాబు: 1**

3. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (ప్రపంచ వాణిజ్య సంస్థ) ఎప్పటి నుంచి చట్టబద్ధమైన సంస్థగా ఆవిర్భవించింది?
   1) 1995, జనవరి 1
   2) 1994, ఫిబ్రవరి 1
   3) 1994, జనవరి 1
   4) 1995, ఫిబ్రవరి 1

   **జవాబు: 1**

4. దేశంలో తొలి ప్రభుత్వ రంగ 'ఓటీటీ సర్వీసెస్' ఎక్కడ ప్రారంభమైంది? దాని పేరు?
   1) సీస్పేస్, తమిళనాడు
   2) సీస్పేస్, కేరళ
   3) ఐస్పేస్, ఢిల్లీ
   4) బీస్పేస్, ముంబై

   **జవాబు: 2**

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...

# పదో తరగతి తెలుగు మోడల్ పేపర్

మార్కులు: 80 సమయం: 3గం.

## పార్ట్–ఎ

1. అవగాహన ప్రతిస్పందన : (20 మార్కులు)

**అ) కింది గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి?**

సుగ్రీవుడు వివిధ ప్రాంతాల్లో గల వానర వీరులను రావలసిందిగా చెప్పమని హనుమంతున్ని ఆజ్ఞాపించాడు. పదిరోజుల్లోగా రాకపోతే వాళ్లకు మరణ దండన తప్పదని హెచ్చరించాడు. హనుమంతుడు ఈ వార్తను అన్ని దిక్కులకు వేగంగా పంపాడు. ఫలితంగా కోట్లమంది వానర యోధులు కిష్కింధకు చేరుకొంటున్నారు. సుగ్రీవుడి ఆజ్ఞ అటువంటిది. దానికి తిరుగుండదు. అందుకే సుగ్రీవాజ్ఞ అనేది జాతీయంగా స్థిరపడ్డది.

శ్రీరామునితో సుగ్రీవుడు సమావేశమయ్యాడు. వానరుల రాకను గురించి తెలిపాడు. సీత జాడను తెలుసుకోవడం రావణుడి నివాసాన్ని పసిగట్టడమే ప్రధాన కర్తవ్యమన్నాడు శ్రీరాముడు. శ్రీరాముని సూచన మేరకు సీతాన్వేషణ కోసం వానర వీరులను నలుదిక్కులకు పంపాడు. తూర్పు దిక్కునకు వినతుని నాయకత్వంలో హనుమంతుడు జాంబవంతుడు మొదలైన ప్రముఖులతో కూడిన సేనను పంపాడు. మేనమామ అయిన సుసేనుని నాయకత్వంలో పడమరకు, శతబలి నాయకత్వంలో ఉత్తర దిక్కుకు సేనను పంపాడు. ఒక్కొక్క దిక్కుకు ఏయే ప్రదేశాల గుండా వెళ్లాలో, అక్కడ ఏమేమి ఉంటాయో వివరంగా చెప్పాడు సుగ్రీవుడు. ఆ ప్రదేశాలకు సంబంధించిన అతని జ్ఞానం చూస్తే ముక్కున వేలేసుకుంటాం. నెల రోజుల్లో సమాచారం తెమ్మని సుగ్రీవాజ్ఞ. సీతాన్వేషణను సఫలం చేయగల సమర్థుడు హనుమంతుడేనని సుగ్రీవుడి నమ్మకం. హనుమంతుడిపై అంత విశ్వాసంతో ఉన్నాడు. శ్రీరాముని భావన కూడా అదే. అందుకే తన పేరు చెక్కి ఉన్న ఉంగరాన్ని హనుమంతుడికి ఇచ్చాడు. సీత దీన్ని చూస్తే హనుమంతుడిని రామదూతగా నమ్ముతుందన్నాడు శ్రీరాముడు. హనుమంతుడు నమస్కరించి రాజముద్రికను గ్రహించాడు. శ్రీరాముని పాదాలకు ప్రణమిల్లి ప్రయాణమయ్యాడు.

ప్రశ్నలు

1) సుసేనుడు ఎవరు?
2) సుగ్రీవుడి నమ్మకం ఏమిటి?



3) సీతాన్వేషణకు వానర వీరులు ఏయే దిక్కులకు వెళ్లారు?
4) జాంబవంతుడు ఎవరి నాయకత్వంలో సీతాన్వేషణకు వెళ్లాడు?
5) ఉంగరంపై ఎవరి పేరు చెక్కి ఉంది?

**ఆ) కింది పద్యాల్లో ఒక దాన్ని పూరించి భావం రాయండి?**

6. భండన భీము c డార్త జన బాంధవుడ్రుజ్వల
బాణ తూణ --
-------- దండము నెక్కి చా
వేద పురాణ శాస్త్ర పదవీ ------ ఘల్లు ఘల్లునన్!

**(ఇ) కింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు 1, 2 వాక్యాల్లో రాయండి.**

కమలములు నీట బాపిన
గమలాప్తుని రశ్మిసోక కమలిన భంగిన్
దమతమ నెలవులు దప్పిన
దమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!

7) కమలాప్తుడు అంటే ఎవరు?
8) నెలవులు అంటే అర్థం ఏమిటి?
9) మిత్రులు, శత్రువులు ఎప్పుడు అవుతారు?
10) సుమతి అంటే అర్థం ఏమిటి?
11) సుమతి శతకాన్ని రాసిందెవరు?

II. **వ్యక్తీకరణ –సృజనాత్మకత** 40 మార్కులు

12. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటి తక్షణ అవసరాలు ఏమిటి?
13. జీవన భాష్యం పాఠ్యభాగ రచయిత గురించి రాయండి?
14. రామదాసు రాముని ఏ విధంగా కీర్తించాడు?
15. భూమిక పాఠ్యాంశ రచయితను గురించి రాయండి?

**ఆ) కింది ప్రశ్నలకు 10 నుంచి 12 వాక్యాల్లో సమాధానాలు రాయండి?** 4X7=28

16. వ్యాసుని కోపానికి కారణమైన సంఘటన దాని పరిణామాలు విశ్లేషించండి?

(లేదా)

- శతక మధురిమలోని శతక పద్యాల్లో నీవు తెలుసుకున్న నీతులు ఏమిటి?

17. నెల్లూరి కేశవస్వామి రాసిన కథల విశిష్టతను నీ సొంత మాటల్లో రాయండి?

(లేదా)

- గోలకొండ పట్టణం గొప్పతనాన్ని, వైభవాన్ని ప్రత్యేకతను గురించి రాయండి?

18. హనుమంతుడు రామలక్ష్మణులను పరిచయం చేసుకొన్న విధానాన్ని తెలియజేయండి?

(లేదా)

- శ్రీరాముడు వానర సైన్యాలతో లంకను చేరుకున్న విధం రాయండి?

ఇ) సృజనాత్మకత:

- మీ పాఠశాలలో నిర్వహిస్తున్న వైజ్ఞానిక దినోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రం తయారు చేయండి?
- నగరంలోని అనుకూల, ప్రతికూల పరిస్థితులను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి?

## పార్ట్–బి

భాషాంశాలు

ఎ) పదజాలం 10 మార్కులు

**అ) కింది పదాలను సొంత వాక్యాల్లో ప్రయోగించండి?**

1. పరివేష్టించు : 2. మాదుకరము :

**ఆ) కింది వాటికి సరైన జవాబు గుర్తించి ఆ సంకేతాన్ని (ఎ/బి/సి/డి) కేటాయించిన బ్రాకెట్లలో రాయండి?**

3. మనమందరం నిరతము తోటి వారితో స్నేహంగా ఉండాలి. నిరతము అనే పదానికి అర్థం ( )
   ఎ) ఒకరోజు బి) ఒకసారి
   సి) ఎల్లప్పుడు డి) ఒకచోట
4. కింది వాటిలో ఉపజాతి పద్యం? ( )
   ఎ) చంపక మాల బి) ఆటవెలది
   సి) కందం డి) మత్తేభం
5. యయాతి చరిత్ర అచ్చమైన తెలుగు కావ్యం గీత గీసిన పదానికి వికృతి ( )
   ఎ) కబ్బం బి) పుస్తకం
   సి) బుక్ డి) పత్రిక
6. 'రాజకువలయానందకరుడు' వాక్యంలో అలంకారం? ( )
   ఎ) రూపకం బి) శ్లేషాలంకారం
   సి) ఉపమాలంకారం డి) ఉత్ప్రేక్ష అలంకారం
7. య, వ, ర, ల ను ------ అంటారు?
   ఎ) సవర్ణములు బి) త్రికములు
   సి) మణ్ణులు డి) వృద్ధులు
8. అన్య పదార్థ ప్రాధాన్యం కలది?
   1) బహువ్రీహి 2) రూపక
   3) ద్విగు 4) ద్వంద్వ
9. సహజం అనే పదానికి వికృతి
   ఎ) సాజం బి) సాయుద్యం
   సి) సైతం డి) సాహిత్యం
10. 3 సూర్యగణాలు, 2 ఇంద్ర గణాలు, మూడు సూర్యగణాలు వరుసగా వచ్చే పదం ( )
    ఎ) సీసం బి) కందం
    సి) తేటగీతి డి) ఆటవెలది
11. మహావృక్షం అనేది ఏ సమాసం?
    ఎ) విశేషణ పూర్వపద కర్మధారయ
    బి) రూపక
    సి) షష్ఠీ తత్పురుష డి) ద్విగు
12) UUU అనేది ఏ గణం?
    ఎ) రగణం బి) యగణం
    సి) మగణం డి) సగణం
13. జ్యోతి ఇంటికి వెళ్లి అన్నం తిన్నది ఏ వాక్యం? ( )
    1) సంశ్లిష్ట బి) సంయుక్త
    సి) కర్తరీ డి) కర్మణీ
14. రమ్యోద్యానములు ఇది ఏ సంధి? ( )
    ఎ) గుణ సంధి బి) సవర్ణ దీర్ఘ సంధి
    సి) యణాదేశ సంధి డి) పైవన్నీ
15. విద్య వికృతి
    ఎ) కైత బి) విద్దె సి) కూత డి) కెత
16. గీత కచేరీలో పాటలు బాగా పాడింది. ఇందులో గీత గీసిన భాషా భాగం ( )
    ఎ) నామవాచకం బి) అవ్యయం
    సి) క్రియ డి) విశేషణం
17. జ్ఞాన జ్యోతి అనే సమాసానికి విగ్రహవాక్యం ( )
    ఎ) జ్ఞానమైన జ్యోతి
    బి) జ్ఞానమనెడి జ్యోతి
    సి) జ్ఞానం యొక్క జ్యోతి
    డి) జ్ఞానమును, జ్యోతియును
18. పొలిపెర అర్థం ఇచ్చేది? ( )
    ఎ) పత్రం బి) నేత్రం
    సి) గుర్తులు డి) సత్రం
19. ఒక హల్లుల జంట పలుమార్లు వస్తే అది ఏ అలంకారం? ( )
    ఎ) వృత్త్యానుప్రాస బి) చేకాను ప్రాస
    సి) లాటానుప్రాస డి) అంత్యానుప్రాస
20. కింది వాటిలో సవర్ణములు కానివి? ( )
    ఎ) అ+అ బి) ఇ+ఇ
    సి) ఉ+ఎ డి) ఉ+ఉ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 3– సి | 4–బి | 5–ఎ | 6–బి |
| 7–సి | 8–ఎ | 9–ఎ | 10–డి |
| 11–ఎ | 12–సి | 13–సి | 14–ఎ |
| 15–బి | 16–సి | 17–బి | 18–సి |
| 19–ఎ | 20–సి | | |

హెచ్. అర్చన
తెలుగు హెచ్‌వోడీ,
శ్రీ చైతన్య స్కూల్
బోడుప్పల్, హైదరాబాద్

